ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల జిల్లా వార్తలు
శనివారం 18 జనవరి 2025



న్యూస్ బాక్స్

ఈ- ఔషధిపై అవగాహన

సిరిసిల్ల టౌన్, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్య శాలలో శుక్రవారం డీఎంహెచ్‌వో ఆధ్వ ర్యంలో ఈ-ఔషధిపై వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బందికి డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రు లకు వచ్చే రోగులకు అందజేస్తున్న ఔష దాల్లో లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల పర్య వేక్షకుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, డీసీ హెచ్ఎస్ పర్యావేక్షకుడు డాక్టర్ పెంచ లయ్య, ప్రొఫెసర్లు డాక్టర్ నాగార్జున చక్రవర్తి, డాక్టర్ సుగుణ, డాక్టర్ శోభారాణి, డాక్టర్ అవాస్‌మౌరి, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో కాశీనాథ్, జిల్లా ఆస్పత్రి అదనపు పర్య వేక్షకుడు సీహెచ్ సంతోష్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ఆస్పత్రి ఫార్మాసిస్టు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

తంగళ్లపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం చెర్లవంచలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహిం చారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు జలగం ప్రవీణ్, డైరెక్టర్ గంగు కొండయ్య, గ్రామ అధ్యక్షుడు గంగు మహేష్, నాయకులు పాల్గొన్నారు.

నేడు 'ఖాకీ కిడ్స్'కు శ్రీకారం

సిరిసిల్ల క్రైం, జనవరి 17(ఆంధ్ర జ్యోతి): ఖాకీ కిడ్స్ అనే వినూత్న కార్యక్రమానికి జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో శనివారం శ్రీకారం చుట్టను న్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థి దశ నుంచి సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియ మాలు తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు. కార్యక్రమానికి విప్ ఆది శ్రీనివాస్ హాజరుకానున్నారు.

ముగియనున్న గడువు



- ఈ నెల 26 వరకే బల్దియా పాలకవర్గాల పాలన
- బకాయిల వసూళ్లపై కౌన్సిలర్లు, కాంట్రాక్టర్ల దృష్టి
- 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన
- సిరిసిల్ల, వేములవాడ బల్దియాలో కొత్త రాజకీయాలు
- ఎన్నికలకు ఆశావహుల ఎదురుచూపులు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

మున్సిపల్ పాలకవర్గాల సమయం దగ్గర పడు తోంది. మరో తొమ్మిదిరోజుల్లో గడువు ముగిసి పోనుం డడంతో బకాయిల వసూళ్లకోసం కౌన్సిలర్లు, కాంట్రా క్టర్లు అధికారుల చుట్టూ తిరగడం మొదలు పెట్టారు. మరోవైపు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో అభి వృద్ధి పనులపై దృష్టి సారించినా నిధుల కొరతతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. 2020 జనవరి 27న పాలకవర్గాలు కొలువు దీరాయి. ఈ నెల 26తో పదవీకాలం ముగుస్తున్న క్రమంలో 27 నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలు కానుంది. మున్సిపల్ ఎన్ని కలు ఇప్పట్లో జరిగే పరిస్థితులు కనిపించడం లేదు. గతంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో రాజ కీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారారు. ఈసారి కూడా స్వతం త్ర అభ్యర్థులుగా బరిలో నిలవడానికి ఆశావహులు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు చెందిన జిందం కళాచక్రపాణి, రామతీర్థపు మాధవి చైర్‌పర్సన్లుగా బాధ్యతలు చేపట్టారు. రెబల్ అభ్యర్థులుగా గెలుపొం దిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు మళ్లీ సొంతగూటికి చేరారు. ప్రభుత్వ ఉండడం, మంత్రి కేటీఆర్ కీలకంగా ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల హవానే కొనసాగింది. 2023లో జరిగిన ఎన్నికలు రాజకీయ పరిణామాలను తారుమారు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో నిధులు మున్సిపాలిటీలకు సన్నగి ల్లాయి. ప్రభుత్వం మారడంతో వేములవాడ ఎమ్మె ల్యేగా కాంగ్రెస్‌కు చెందిన ఆది శ్రీనివాస్ రావడంతో అక్కడ అభివృద్ధి వైపు అడుగులు పడ్డాయి. సిరిసిల్ల పూర్తిగా వెనకబడిపోయిందనే అభిప్రాయం వ్యక్తమవు తోంది. ఈ పరిస్థితుల్లో మున్సిపల్ పాలకవర్గాల గడు వు కూడా ముగియనుండడంతో ప్రత్యేకపాలన అధికా రులతీరు ఎలా ఉండబోతున్నదనే చర్చ సాగుతోంది.

బల్దియా రాజకీయం మారుతుందా?

సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో ఉత్కంఠగానే రాజకీయాలు సాగాయి. గతంలో బీఆర్ ఎస్ అధికారంలో ఉండడంతో రెండు మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురవేశారు. ఈసారి ఎన్నికల్లో కాం గ్రెస్ జెండా ఎగురవేయాలని తహతహలాడు తోంది. వేములవాడ మున్సిపల్ పరిధిలో గెలుపు గుర్రా లకు అవకాశం ఉన్నా సిరిసిల్లలో మాత్రం కాంగ్రెస్ అభ్య ర్థుల కోసం వెతుక్కునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరి స్థితుల్లో బల్దియా రాజకీయం మారుతుందా? అనే చర్చ కూడా ఉంది. 2020లో జరిగిన ఎన్నికల్లో సిరి సిల్లలో 39వార్డులు, వేములవాడలో 28వార్డులకు ఎన్ని కలు జరిగాయి. 67 వార్డుల్లో ఐదు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమవగా 62వార్డుల్లో 274మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఇందులో కాంగ్రెస్, బీజేపీ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. బీఆర్ఎస్, రెబల్ అభ్యర్థుల మధ్యే పోటీ అన్నట్లుగా సాగింది. రెండు మున్సిపాలిటీల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థులే మెజార్టీ సీట్లను గెలుపొందారు. 67వార్డుల్లో ఏకగ్రీవంతో కలుపు కొని 38 సీట్లు సాధించింది. కాంగ్రెస్ 3 సీట్లు, బీజేపీ 9 , స్వతంత్రులు 17 స్థానాల్లో గెలుపొందారు. సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలో 39 వార్డులు ఉండగా నాలుగు వార్డుల్లో బీఆర్ఎస్ ఏకగ్రీవంతో కైవసం చేసుకుంది. 35 వార్డుల్లో 148మంది అభ్యర్థులు ....

మిగతా 8లో

గంజాయి, సారా రహిత గ్రామాలే లక్ష్యం

- ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఎల్లారెడ్డిపేట, జనవరి17 (ఆంధ్ర జ్యోతి): గంజాయి, సారారహిత గ్రామాలుగా తీర్చిది ద్దడమే లక్ష్యంగా ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్య లు చేప డుతున్నామని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ మిట్టపల్లి శ్రీనివాస్ తెలి పారు. కల్తీ మద్యం, కల్లు, గ్రామాల్లో బెల్ట్ షాపులు, సారా తయారీ, గంజాయి రవాణా వంటివి నియం త్రించేందుకు బృందాలను ఏర్పాటు చేశామని, నిరంతరం దాడులు నిర్వ హిస్తున్నామని వెల్ల డించారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో ఎక్సైజ్‌శాఖ పరిధిలో చేపట్టిన కార్యక్రమాలతోపాటు పలు అంశాలను వివరించారు.

ఆంధ్రజ్యోతి : గంజాయి, సారా తయారీని అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎక్సైజ్ సీఐ : ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, గంభీరావుపేట, ముస్తాబాద్, కోనరావు పేట మండలాల్లోని గ్రామాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాం. గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : గ్రామాల్లో బెల్ట్ షాపుల కట్టడికి తీసుకుంటున్న చర్యలేమిటి?

ఎక్సైజ్ సీఐ : గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్వహిస్తూ అధిక ధరలకు విక్రయించే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. బెల్ట్ షాపులను కొనసా గించకుండా వీడీసీల ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నాం. వేలం నిర్వ హించి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తే కఠినంగా వ్యవహరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : ఈ నెలలో ఎన్ని కేసులు నమోదు చేశారు.

ఎక్సైజ్ సీఐ : జనవరిలో మొత్తం 12 కేసులు నమోదయ్యాయి. పలు గ్రామాల్లో దాడులు నిర్వహించాం. 250 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశాం. 86 లీటర్ల సారా, 50 కిలోల బెల్లం, 25 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నాం. 10 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశాం. ఎనిమిది మందిని అరెస్టు చేశాం.

ఆంధ్రజ్యోతి : కల్తీ మద్యం, కల్లు అమ్మకాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎక్సైజ్ సీఐ : ఐదు మండలాల్లో మొత్తం 14 వైన్స్‌తోపాటు 37 తాడీ కో-ఆపరేటివ్ సొసైటీలు, 36 టీఎఫ్‌టీల ద్వారా 73 కల్లు దుకాణాలు కొన సాగుతున్నాయి. నిత్యం మద్యం, కల్లు దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నాం. నమూనాలను సేకరిస్తున్నాం. కల్తీ మద్యం, కల్లు అమ్మితే అనుమతులను రద్దుతోపాటు కేసులు నమోదు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : సారా తయారీ మానేస్తే ప్రభుత్వ ప్రోత్సహకం అంది స్తున్నారా?

ఎక్సైజ్ సీఐ : గ్రామాల్లో గిరిజనులు సారా తయారీని మానేస్తే గతంలో గుడుంబా రీహబిటేషన్ కార్యక్రమం కింద ప్రభుత్వం రూ2 లక్షల ప్రోత్సా హకం అందించింది. ప్రస్తుతం సారా తయారు చేయకుండా ఉండేందుకు వారికి ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వానికి విన్నవించాం.

భక్తజన సంద్రంగా రాజన్న ఆలయం

- కోడె మొక్కుకు 2 గంటలు
- నేటి నుంచి త్యాగరాజ ఆరాధనోత్సవాలు

7



క్యూలో బారులుదీరిన భక్తులు

ఆకట్టుకున్న తెప్పల పోటీలు

- ఉత్సాహంగా పాల్గొన్న యువకులు
- ప్రథమ, ద్వితీయ స్థానాల్లో రుద్రవరం, నాంపల్లి

7



పోటీలను ప్రారంభిస్తున్న విప్ ఆదిశ్రీనివాస్

మాతాశిశు మరణాలను తగ్గించాలి



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో రజిత

సిరిసిల్ల టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాతాశిశు మరణాలను తగ్గించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఏఎన్ఎంలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత మాట్లాడారు. ఏఎన్ఎంలు ముందుగా గర్భిణుల సమాచారం తెలుసుకోవాలన్నారు. రక్తపోటు, రక్తహీనత, మూర్ఛ, కామెర్లు, గతంలో సిజేరియన్ సెక్షన్, గుండె జబ్బు, గర్భాధారణ సమయంలో ఊపిరి ఆడకపోవడం, పిండం ఎదుగుదల పరిమితి వంటివి తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీవోఎంహెచ్ఎన్ డాక్టర్ అంజనా ఆల్ఫ్రేడ్, డాక్టర్ అఖిల, డాక్టర్ సౌజన్య, పీటీఎం డైరెక్టర్ డాక్టర్ చేతన్, డీడీఎం కార్తిక్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పొత్తూరులో వ్యవసాయ శాస్త్రవేత్తల క్షేత్ర సందర్శన

ఇల్లంతకుంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పొత్తూరులో వ్యవసాయ శాస్త్రవేత్తలు శుక్రవారం క్షేత్ర సందర్శన చేశారు. గ్రామంలో రవీందర్‌రెడ్డి అనే రైతు నేరుగా విత్తే పద్ధతిలో సాగుచేస్తున్న వరిని పరిశీ లించారు. ఈసందర్భంగా పొలాస వ్యవసాయ పరిశోధనకేంద్రం ఏడీ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వరి పిలక దశ నుంచి దుబ్బు చేసే దశకు చేరిందన్నారు. ఈ దశలో ఉల్లికోడు, కాండం తొలుచు పురుగు ఆశించే అవ కాశం ఉందని, వ్యవసాయశాఖ సూచనలకు అనుగుణంగా మందులను పిచికారి చేయాలని సూచించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తలు గోన్యానాయక్, బలరాం నాయక్, సాయినాథ్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

కోనరావుపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కోనరావుపేట మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరుపై బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీతో పాటు ఆ పార్టీ నాయకులు శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధులు విడుదల చేశారని బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ తెలిపారు. నిధుల మంజూరుకు కృషి చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నియోజవర్గ ఇన్‌చార్జ వికాస్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు జింక వెంకటి, చల్లపల్లి పవన్, మోత్కు మోహన్, బైరగోని సురేష్, నర్సయ్య, జయంత్ రెడ్డి, చల్ల జితేందర్, శ్రీనివాస్, భరత్ తదితరులు ఉన్నారు.

నిబంధనలకు అనుగుణంగా ఇసుక సరఫరా

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

సిరిసిల్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇసుక రవాణా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, అధికారులు పకడ్బందీగా పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఇసుక రవాణాపై జిల్లా స్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మానేరు వాగుపై ఆరు ఇసుక రీచ్‌లకు అవకాశం ఉందన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద రెండు, ఎల్లారెడ్డిపేట మండలం పదిర, సిరిసిల్ల మండలం సర్దాపూర్, తంగళ్లపల్లి మండలం చింతపల్లి, మందపల్లి వద్ద ఒక్కో రీచ్ ఉన్నాయన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 17 కెనాల్ లైనింగ్ పనులకు సమర్పించిన నివేదిక ప్రకారం 35 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను సిరిసిల్ల మండలం పెద్దూర్, తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామాల్లోని చెక్‌డ్యాంల ముంపు ప్రాంతం నుంచి తరలించేందుకు అనుమతులు అందించాల న్నారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద ఇసుక రీచ్ ఏర్పాటుకు కమిటీ సభ్యులు, అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని, రెండు మూడు రోజుల్లో నివేదికలు అందించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతికుమార్, డీఆర్‌డీవో శేషాద్రి, ఇరిగేషన్ అధికారి అమరేందర్‌రెడ్డి, సర్వే ఏడీ వినయ్‌కుమార్, మిషన్‌భగీరథ ఈఈ జానకి తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లు తలెత్తకుండా అర్హులను గుర్తించాలి

- కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



సర్వే వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఇల్లంతకుంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు అర్హుల గుర్తింపు సర్వేలో పొరపాట్లు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సందీప్‌కు మార్‌ఝా సూచించారు. మండ లంలోని అనంతారం, జంగమరె డ్డిపల్లెలో చేపట్టిన సర్వేను శుక్ర వారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న రైతభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీకి గతంలో దరఖాస్తు చేసుకున్నవారి వద్దకు అధికారులు వెళ్తున్నట్లు చెప్పారు. అర్హుల జాబితాను గ్రామసభలో చర్చించాలని సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవలపై అడిగి తెలుసుకు న్నారు. నూతన ఆసుపత్రి భవన నిర్మాణమయ్యే వరకు వైద్యసేవలను పల్లె దవా ఖానాలో అందించాలని సూచించారు. కార్యక్ర మంలో మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ తహసీల్దార్ ఫారూఖ్, ఎంపీడీవో శశికళ, వైద్యా ధికారిణులు శరణ్య, జీవనజ్యోతి, వీఆర్వో సింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

- ఎస్పీ అఖిల్ మహాజన్



వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

ఎల్లారెడ్డిపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు జిల్లాలో పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని, పోలీసుల పని తీ రుపై ప్రజల ప్రతిస్పందన గుర్తించేందుకే అన్ని పోలీస్ స్టేషన్లలో క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజన్‌ను ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్‌మహాజన్ అన్నారు. ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్‌ను శుక్ర వారం తనిఖీ చేశారు. ఠాణా పరిసరాలు, కేసుల వివరాలు, రికార్డులను పరిశీలించారు. కేసుల దర్యాప్తులో అలసత్వం వహించవద్దని ఆదేశిం చారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులలో జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. 100 డయల్ కాల్స్‌కి వెంటనే స్పందించాలన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పల్లెల్లో పర్య టించాలని, ప్రశాంత వాతావరణం నెలకొనేలా చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజన్‌ను ఏర్పాటు చేశామని, ఠాణాకు వచ్చే బాధితులు స్కాన్ చేసి తమ అభిప్రాయా లను తెలపాలని అన్నారు. ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, ఈ-చలాన్, పాస్‌పోర్టు ధ్రువీకరణ తదితర అంశాలతోపాటు పోలీసు అధికారులు, సిబ్బంది స్పందన, ప్రవర్తనపై వివ రాలను వెల్లడించాలన్నారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్సై రమాకాంత్ ఉన్నారు.



బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పక్కన మాజీ ఎమ్మెల్యే పాపారావు, ఎస్పీ అఖిల్‌మహాజన్

మత్స్యకార్మికులకు ప్రభుత్వం అండ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో తెప్పల పోటీలను నిర్వహించడం గర్వంగా ఉందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహించిన తెప్పల పోటీలకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార్మికులకు అండగా ఉంటుందని అన్నారు. గతంలో చెప్పిన విధంగా నేడు తెప్పల పోటీలను ప్రభుత్వం తరుపున అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో తెప్పల పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించడానికి తగిన ఏర్పాట్లను చేయాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ ప్రాంతంలో తెప్పల పోటీలు ఒక ట్రెండ్‌గా గుర్తిండిపోయేలా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీచ్చారు. మత్స్యకార్మికులకు ప్రభుత్వం తరుపున కేజీకల్చర్ విధానంలో చేపల పెంపకానికి చర్యలు తీసుకుంటుందని సూచించారు. ముంపు గ్రామాల ప్రజలు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మత్స్యకారులు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునాతన సాంకేతికను అందిపుచ్చుకోని చేపల పెంపకాన్ని చేపట్టాలని అన్నారు. ముదిరాజులను బిసి-డి నుంచి బిసి-ఏలోకి మార్చడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ముంపు గ్రామాల సమస్యలు తెలిసినవాడిగా ముంపు గ్రామాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని, ముంపు గ్రామాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడమని త్వరలోనే తీపి కబురు రావచ్చని ఆశాభావం వ్యక్త చేశారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్, మాజీ ఎమ్మెల్యే రేగులపాటి పాపరావు నాయకులు కూస రవీందర్, పిల్లి కనుకయ్య, తునికి నరేష్, ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మకాయ తెచ్చిన తంటా

● ఇరువర్గాల మధ్య ఘర్షణ ● 16మందిపై కేసు నమోదు

మల్యాల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): దైవదర్శనం అనంతరం దిగువ కొండగట్టులో వన భోజనాలలో భాగంగా విందు చేసుకుంటున్న రెండు వర్గాల మధ్య నిమ్మకాయ విషయంలో జరిగిన గొడవలో 16మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఏ.నరేశ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు.. వేములవాడకు చెందిన ఈర్లపల్లి గౌతమి కుటుంబసభ్యులు, జమ్మి కుంటకు చెందిన పల్లపు మధూకర్ మరికొందరు వేర్వేరుగా శుక్రవారం కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం దిగువ కొండగట్టులో చెట్ల కింద పక్కపక్కనే విందు భోజనాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక వర్గానికి చెందిన వారు భోజనం చేస్తూ పక్కన గల మరోవర్గం వారిని నిమ్మకాయ అడిగారు. అయితే నిమ్మకాయలు తక్కువ ఉన్నాయని, తమకు సరిపోవని చెప్పే క్రమంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణ దాడులకు దారి తీసింది. అనంతరం మల్యాల పోలీస్‌స్టేషన్‌లో పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో ఇరువర్గాలకు చెందిన 16మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

చికిత్స పొందుతూ మహిళ మృతి

చొప్పదండి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగిన మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన నాంపల్లి సూరవ్వ(55) అనే మహిళ శుక్రవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై అనూష తెలిపిన వివరాల ప్రకారం.. సూరవ్వ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స తీసుకున్నా నయం కాలేదు. దీంతో మనస్తాపం చెంది గురువారం ఇంట్లో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సూరవ్వ శుక్రవారం మృతి చెందింది. సూరవ్వ కుమారుడు నాంపల్లి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్దపల్లి మండలంలో వృద్ధుడు..

పెద్దపల్లి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మారేడుగొండ గ్రామ పంచాయతీ అనుబంధ జగన్నాథపురం గ్రామానికి చెందిన బుర్ర ఎల్లయ్య(70) చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు మల్లయ్య వృత్తిరీత్యా గీత కార్మికుడని, కొన్ని రోజుల క్రితం చెట్టుపై నుంచి పడి గాయాలపాలయ్యాడు. దీంతో ఇంటికే పరిమితమైన మల్లయ్య జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపల్లి ఎస్‌ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

షార్ట్‌సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం



కాలిపోయిన ఫ్రిడ్జి

సుల్తానాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మారుతినగర్‌లోని ఓ ఇంట్లో అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఇంట్లో ఉన్న ఎలక్ట్రానిక్ పరికరాలు, సామగ్రి కాలిబూడిదయ్యాయి. మారుతినగర్‌లో గూడ ఉలియమ్మ, ఓదెలు దంపతులు నివసిస్తున్న ఇంట్లో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. పెద్దఎత్తున మంటలు వ్యాపించడంతో అతికష్టం మీద వృద్ధ దంపతులు బయటకు వెళ్లి ప్రాణాలు దక్కించుకున్నారు. అప్పటికే పొగ పీల్చిన వలియమ్మ స్పృహతప్పి పడిపోయింది. మంటలకు ఇంట్లోని ఫ్రిడ్జి, టీవీ ఇతర సామగ్రి కాలిపోయాయి. సమీప ప్రాంత ప్రజలు వచ్చి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమా దంలో దాదాపు రెండు లక్షల నష్టం జరిగిందని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని ఓదెల దేవస్థానం కమిటీ మాజీ డైరెక్టర్ కర్రె కుమారస్వామి అధికారులను కోరారు.

● సిమ్స్ కళాశాలలో పీజీ కోర్సుల కోసం ఎదురుచూపులు

● జాతీయ వైద్య విద్యా కమిషన్‌కు అధికారుల దరఖాస్తు



కళ్యాణ్‌నగర్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో బోధన తరగతులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తుంది. ఈ ఏడాది కళాశాలలో పీజీ కోర్సులకు దరఖాస్తు చేశారు. ఆరు విభాగాల కోర్సులకు జాతీయ వైద్య విద్యా కమిషన్‌కు కళాశాల ప్రిన్సిపాల్ హిమబిందు దరఖాస్తు చేశారు. పీజీ కౌన్సిలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది ఆరు విభాగాల్లో 24సీట్లు మంజూరవుతాయని భావించినా ఇప్పటి వరకు దీనిపై స్పష్టత రాలేదు. జాతీయ వైద్య విద్యా కమిషన్ మెడికల్ కళాశాలను సందర్శించిన అనంతరం ఇక్కడి వసతులను బట్టి పీజీ కోర్సులకు అనుమతులు ఇవ్వనున్నారు. ఈ సీట్ల కోసం ప్రభుత్వం తరఫున సుమారు రూ.96లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. దీనిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పీజీ కోర్సులపై నివేదికను కూడా పంపారు. డీఎంఈ కార్యాలయం నుంచి నివేదిక కూడా పంపారు. ప్రభుత్వం తరఫున పీజీ కోర్సులకు డిపాజిట్ చేయడానికి కూడా సుముఖతతో ఉంది.

● ఆరు పీజీ కోర్సులకు దరఖాస్తు..

ఎంబీబీఎస్ 4వ సంవత్సరం మొదలు కాగానే విద్యార్థులు పీజీ కోర్సుల కోసం పోటీ పడుతుంటారు. పీజీ కోర్సుల్లో ఫ్రీ సీటు వస్తే విద్యార్థులకు ఎంతో లాభం చేకూరుతుంది. ఇందుకోసం గాను ఈ ఏడాది ఎమర్జెన్సీ మెడిసిన్, నాలుగు సీట్లు, ఆర్థో నాలుగు సీట్లు, గైనకాలజీ నాలుగు సీట్లు, పిడియాట్రిక్ నాలుగు సీట్లు, జనరల్ మెడిసన్, జనరల్ సర్జరీ నాలుగు సీట్లు మొత్తం 24సీట్ల కోసం జాతీయ వైద్య విద్యా కమిషన్‌కు దరఖాస్తు చేశారు. ఇందులో సీట్లు మంజూరైతే ఇక్కడ మరింత వైద్య విద్యార్థులకు ఉన్నత విద్య లభించనున్నది.

● 2022-23లో ప్రారంభం..

రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి సంస్థ నిధుల నుంచి రూ.520కోట్లను కేటాయించారు. ఏడాదిలోపే భవన నిర్మాణాలను పూర్తిచేసి 2022-23లో వైద్య విద్యను ప్రారంభించారు. 150సీట్లతో మొదటి సంవ త్సరం బోధన తరగతులు ప్రారంభించారు. ఇందులో సింగరేణి కార్మికుల పిల్లల కోసం 7శాతం, జాతీయ కోటాలో 15శాతం, 128సీట్లు రాష్ట్ర కోటా నుంచి భర్తీ అయ్యాయి. రామగుండంలో నిర్మించిన మెడికల్ కళాశాలలో అన్ని వసతులు ఉండడంతో ఇక్కడ చేరడానికి విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. ఈ ఏడాది కూడా సింగరేణి మెడికల్ కళాశాలలో సీటు పొందడానికి విద్యార్థులు పోటీ పడ్డారు.


అనుమతుల కోసం వేచి చూస్తున్నాం..

- హిమబిందు, సిమ్స్ కళాశాల ప్రిన్సిపాల్



పీజీ కోర్సుల అనుమతి కోసం వేచి చూస్తున్నాం. గత ఏడాదిలోనే ఆర్థో, ఎమర్జెన్సీ మెడిసిన్, ఆర్థో, గైనకాలజీ, పిడియాట్రిక్, జనరల్ సర్జన్ విభాగాల పీజీ కోర్సుల కోసం నివేదిక పంపాం. అనుమతులు వచ్చిన వెంటనే క్లాసులను ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. పీజీ కోర్సులు వస్తే ప్రతి అదనంగా సిమ్స్ కళాశాలలో ఏటా 24 పోస్టు గ్రాడ్యుయేట్ సీట్లు పెరుగుతాయి.

స్వాతంత్య్ర సమరయోధుడు మృతి



రంగారావు(ఫైల్)

సుల్తానాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమర యో ధుడు రంగారావు(90) శుక్రవారం మృతి చెందారు. నైజాం, రజాకార్ల అరాచకాలను ఎండగట్టడంలో, స్వాతంత్య్ర సమర యోధులతో కలిసి పోరాటాలు చేయడంలో రంగారావు ముందుండేవారని గ్రామస్థులు తెలిపారు. రంగారావు మృతిపై పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సంతాపం తెలిపారు. సుద్దాల గ్రామంలోని రంగారావు నివాసాని కి వచ్చి ఆయన భౌతికకాయంపై జాతీయ పతాకాన్ని కప్పి నివాళులర్పించారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డితో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు తదితరులు నివాళులర్పించారు.

స్తంభానికి ఢీకొట్టిన కారు ఆర్‌ఎంపీ మృతి

కరీంనగర్ క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండలం చింతకుంటలోని గాంధీనగర్ వద్ద కరీంనగర్-రాజన్నసిరిసిల్ల రహదారిపై శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి మండలం బావుపేటకు చెందిన ఆర్‌ఎంపీ ఓరుగంటి రాంచంద్రం(63) మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బావుపేటకు చెందిన ఆర్‌ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తున్న రాంచంద్రం శుక్రవారం ఉదయం బావుపేట నుంచి కరీంనగర్‌కు తన కారులో వెళుతూ ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోగా కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్‌స్తంభానికి ఢీకొట్టాడు. దీంతో విద్యుత్ స్తంభం విరిగి కారుపై పడడంతో రాంచంద్రం అక్కడికక్కడే మృతి చెందాడు. కొత్తపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

మెట్‌పల్లి రూరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలతపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేస్తూ తిరిగి విధుల్లోకి తీసుకుంటున్నట్లు శుక్రవారం గురుకులాల కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. గురుకులంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఓంకారి అఖిల్ 2024 డిసెంబర్ 18న పాము కాటుకు గురయ్యాడు. 19న మరో విద్యార్థి బోడ యశ్వంత్ అస్వస్థతకు గురయ్యాడు. 24గంటల వ్యవధిలోనే ఇద్దరు అస్వస్థత బారిన పడి ఘటన చర్యల్లో భాగంగా ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. గురుకుల నిర్వహణలో ప్రిన్సిపాల్ మాధవీలత నిర్లక్ష్యంగా వ్యవహరించారని అధికారుల విచారణలో తేలడంతో జిల్లా కలెక్టర్ డిసెంబర్ 19న సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు వచ్చే వరకు గురుకుల ఉపాధ్యాయుడైన మైపాల్‌రెడ్డికి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు. గురుకులాల కార్యదర్శి విచారణ అనంతరం ప్రిన్సిపాల్‌పై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేస్తూ యధావిధిగా బాధ్యతలు అప్పగిస్తున్నట్లు శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు.

మోటార్ సైకిల్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరికి తీవ్రగాయాలు

మానకొండూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి ఆగి ఉన్న మోటార్ సైకిల్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండలంలోని రాఘవాపూర్ గ్రామానికి చెందిన ఊరడి ఎల్లయ్య (45), ఊరడి రవి (42)లు వ్యక్తి గత పనిపై బైక్‌పై మానకొండూర్‌కు వెళ్లారు. తిరిగి రాఘవాపూర్ వెళుతూ వెల్ది రోడ్డు పక్కన బైక్ నిలిపారు. ఆ సమయంలో అన్నారం నుంచి కరీంనగర్‌కు వెళుతున్న కారు ఆగి ఉన్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఎల్లయ్య, రవికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు వారికి కరీంనగర్‌కు తరలించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కోర్కల్ గ్రామంలోని మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తర లిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దారి దోపిడీ దొంగల పట్టివేత

» నిందితుల నుంచి నగదుతో పాటు సెల్‌ఫోన్లు స్వాధీనం

» వివరాలు వెల్లడించిన పోలీసులు



మాట్లాడుతున్న డీఎస్పీ రఘుచందర్

జగిత్యాల క్రైం, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కూలి పని చేసుకుని ఇంటికి తిరిగి వస్తున్న ఒకరిని అడ్డగించి దారి దోపిడి చేసిన ఇద్దరు దొంగలను సాంకేతిక పరిజ్ఞానంతో 10 గంటల లోపే జగిత్యాల పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రఘు చందర్ విలేకరుల సమావేశం నిర్వహించి నిందితులను అరెస్టు చూపించి పూర్తి వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్‌కు చెందిన దుర్గం సాయి బాబా అనే వ్యక్తి ఉపాధి కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి వలస వచ్చి గోవిందు పల్లిలో నివాసం ఉంటున్నాడు. గురువారం కూలీ పను లు ముగించుకుని రాత్రి సమయంలో ఇంటికి వెళుతున్నాడు. ఈ క్ర మంలో బైపాస్ రోడ్‌లో సాయిబాబాను ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి అడ్డగించి దాడి చేసి రూ. 2,800 నగదుతో పాటు రూ. 3 వేల విలువగల సెల్ ఫోన్‌ను అప హరించుకు వెళ్లారు. బాధితుడు తేరుకుని టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దోపిడీకి పాల్పడిన నిందితులు ఇద్దరిని మంచినీళ్ల బావి ప్రాంతంలో శుక్రవారం ఉదయం పట్టుకున్నారు. ఇద్దరు నిందితులు పట్టణంలోని పురాణీపేటకు చెందిన పోచంపెల్లి శంకర్, జగిత్యాల రూరల్ మండలం బాలెప ల్లికి చెందిన సిరికొండ నరేష్‌గా గుర్తించి వారి వద్ద స్కూటీతో పాటు దోపిడీ చేసిన నగదుతో పాటు సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. సమావేశంలో సీఐ వేణు గోపాల్, ఎస్సైలు మన్మథ రావు, గీత సిబ్బంది పాల్గొన్నారు.

● ద్విచక్ర వాహనాల చోరీ..

జగిత్యాలతో జిల్లా కేంద్రంలో ఇటీవల ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన దొంగను జగిత్యాల పట్టణ పోలీసులు పట్టుకున్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రఘుచందర్ విలేకరుల స మా వేశం నిర్వహించి నిందితుడి అరెస్టు చూపించి వివరాలు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని చిన్న కెనాల్ సమీపంలో శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి నెంబరు ప్లేట్ లేని వాహనంపై అనుమానాస్పదంగా సంచరిస్తూ పట్టుబడ్డాడు. విచారణలో పట్టణంలోని కృష్ణానగర్, కరీంనగర్ రోడ్, పాత బస్టాండ్ ప్రాంతాల్లో నిలిపి ఉన్న మూడు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసినట్లుగా గుర్తించారు. నిందితుడిని జిల్లా కేంద్రంలోని చిలుకవాడకు చెందిన అమేర్‌గా గుర్తించి మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని రిమాం డ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో సీఐ వేణు గోపాల్, ఎస్సైలు మన్మథరావు, గీత పా ల్గొన్నారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన అధికారులను ఎస్పీ అశోక్‌కుమార్ అభినందించారు.

గ్యాస్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

కరీంనగర్ టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఇండేన్ డీలర్లు తమగ్యాస్ వాడకం దారులకు మెరుగైన సేవలు అందించాలని ఇండియన్ కార్పొరేషన్ తెలంగాణ, ఆంధ్రా (టాప్స్) విక్రయ విభాగం సీనియర్ అధికారి కెకీర్తి అన్నారు. శుక్రవారం నగరంలోని ఓప్రైవేట్ ఫంక్షన్ హాలులో కరీంనగర్ సేల్స్ ఏరియా-1 ఇండేన్ గ్యాస్ డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి చివరి నాటికి విధిగా సురక్ష రబ్బరు ట్యూబ్ మార్చుకునే విధంగా కస్టమర్లు సహకరించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఎల్‌పీజీ డీలర్ అంబుజా గ్యాస్ ఏజన్సీ అధినేత పీవీ మదన్‌మోహన్, సుభాష్‌రావు, రాధాక్రిష్ణ, ప్రవీణ్, శ్రీధర్, రాజయ్య, అమరీష్, రాము, హన్మంత్‌పటేల్, వెంగళరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంపై దాడి కేసులో పలువురికి జైలు శిక్ష

కోనరావుపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కార్యాలయంపై దాడి కేసులో నిందితులకు ప్రిన్సిపల్ జిల్లా సెషన్ జడ్జి ప్రేమలత జైలు శిక్ష విధించినట్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. నిమ్మపల్లికి చెందిన ఉప్పర కులస్తులు జవ్వాజి పూజ, జవ్వాజి విమల, చంద్రకళ, మేదరి దేవయ్య, బండ రాజయ్య, బండ సత్తయ్య, పూజ్యం రాజయ్య, గంగాధర్, పూజం లింగయ్య, రెడ్డిమల్ల లచ్చయ్య, మ్యాదరి మధు, జవ్వాజి గంగాధర్ 19 మార్చి 2017 రోజున కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలోకి చొరబడి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. దీనిపై అప్పటి తహసీల్దార్ నాగరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో అప్పటి ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. 2023 నవంబరులో కేసు పూర్వాపరాలు పరిశీలించిన ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష విధించారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ జిల్లా కోర్టులో అప్పీల్ చేయగా జిల్లా న్యాయమూర్తి అప్పీల్‌ను తిరస్కరించి ఏడాది జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

కరీంనగర్ టౌన్, జనవరి 17(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ)గా పదోన్నతిపై మహ్మద్ రషీద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. హుజూరాబాద్ డివిజన్‌లో సెరికల్చర్ అధికారిగా పనిచేస్తున్న ఆయనకు కరీంనగర్ ఏడీగా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అభివృద్ధి పనులు వేగవంతం

» రోడ్డు, వంతెనలు, ప్రాజెక్టులకు మోక్షం



కొనసాగుతున్న సూరమ్మ మత్తడి పనులు

కథలాపూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గత బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో ఖజానా నిండుకోవడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిపి వేసి చేతులెత్తేసిన కాంట్రాక్టర్లు రెండేళ్ల అనంతరం పనుల కొనసాగిస్తున్నారు. కోట్లాది రూపాయల బిల్లులు రాక పని ప్రదేశాల వద్ద సామగ్రి వదిలి వెళ్లిన వారు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జోక్యం, హామీతో అర్థంతరంగా నిలిపి వేసిన పనులను పూర్తి చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో కథలాపూర్ మండ లంలోని అనేక గ్రామాల్లో పనులు చకాచకా సాగుతున్నాయి.

● ఆరేళ్ల క్రితం శంకుస్థాపన..

తక్కళ్లపల్లి - సిరికొండ వంతెనకు ఆరేళ్ల కిందట శంకుస్థాపన చేయగా కాంట్రాక్టర్ 70 శాతం పనులు పూర్తి చేసి రెండు సంవత్సరాల కిందట స్టీలు, కాంక్రీట్, సిమెంట్ ఇతరత్రా సామగ్రి వదిలేసి వెళ్లాడు. ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్ రద్దు చేయగా ఎమ్మెల్యే జోక్యంతో పునరుద్ధరించడంతో వంతెన పనులు జోరుగా సాగుతున్నాయి. అంబారిపేట వయా కొచ్చెగుట్ట తండా నుంచి రుద్రంగి దాకా బీటీ రోడ్డు నిర్మాణానికి ఐటీడీఏ పథకం కింద రూ. 3 కోట్లు మం జూ రు కాగా టెండర్ వేసిన కాంట్రాక్టర్ బిల్లులు రావనే భయంతో ముందుకు రాలేదు. ప్రస్తుతం ఆ పనులు ఊపందుకున్నాయి. అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనానికి రెండేళ్ల కిందట 15వ ఆర్థిక సంఘం రూ. 1.56 కోట్లు మంజూరు చేయగా కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే ఏడాదిగా నిలిపి వేశాడు. ఎట్టకేలకు కాంట్రాక్టర్‌ను ఒప్పించడంతో పనులు జరుగుతున్నాయి. సూరమ్మ చెరువు ప్రాజెక్ట్ మత్తడి, కట్ట పనులు చందుర్తి మండలానికి చెందిన ఓ సబ్‌కాంట్రాక్టర్ మూడేళ్ల కిందట బిల్లుల సమస్యతో నిలిపి వేయగా కొత్త సబ్‌కాంట్రా క్టర్‌తో దాదాపు రూ.6 కోట్ల పనులను వేగవంతంగా చేపడుతున్నారు. రాళ్లవా గు ప్రాజెక్ట్ కుడి కాలువ తెగిపోగా మరమ్మ తులకుగాను కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాక రూ. 21 లక్షలు కేటాయించింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ కాంట్రాక్టర్‌ను ఒప్పించి పనులు పూర్తి చేయించడంలో సఫలమయ్యారు.

● బీటీ రోడ్ల టెండర్లు..

బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో దూలూరు నుంచి పోసానిపేటకు రూ. 3 కోట్లు, చింతకుంట - కథలాపూర్ బీటీ రోడ్డుకు రూ. 2 కోట్లు, భూషణరావుపేట నుంచి కథలాపూర్‌కు రూ. 6 కోట్లతో డబుల్ రోడ్డుకు నిధులు మంజూరు కాగా టెండర్లు కూడా జరి గాయి. ఈ పనులకు శంకుస్థాపన కూడా చేసినా పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముం దుకు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక టెండర్లు రద్దు కాగా ఆ కాంట్రాక్టర్లతోనే పను లు పూర్తి చేయించాలని ఎమ్మెల్యే కోరడంతో టెండర్లు పునరుద్ధరించుకున్నట్లు తెలిసింది.



అంబారిపేట తండాలో రోడ్డు రోలర్‌తో చదును చేస్తున్న సిబ్బంది

ఎమ్మెల్యే కృషితో పనుల్లో కదలిక

- జవ్వాజి రవి, అంబారిపేట



రెండేళ్లుగా నిలిచిపోయిన పనుల్లో ఎమ్మెల్యే క దలిక తీసుకు రావడం శుభపరిణా మం. పెండింగ్ పనులన్నింటిని పూర్తి చేస్తే ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతా యి. అధికారులు త్వరగా పూర్తి చేసేం దుకు చర్యలు తీసుకోవాలి.

డబుల్ రోడ్డు కోసం మహా పాదయాత్ర

గంభీరావుపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామస్థులు డబుల్ రోడ్డు కోసం మరోసారి నడుం బిగించారు. గతంలో డబుల్ రోడ్డు కోసం ఆందోళనలు, ధర్నాలు, నిరాహార దీక్షలు చేపట్టారు. తాజా మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కొత్తపల్లి ఎల్లమ్మ ఆలయం నుంచి శివాజీనగర్ గ్రామ సరిహద్దు వరకు నాలుగు కిలో మీటర్ల డబుల్ రోడ్డు కోసం శుక్రవారం మహా పాదయాత్ర చేపట్టారు. కొత్తపల్లి గ్రామంలో పాదయాత్ర ప్రారంభంలో గంగిరెద్దుకు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. కొత్తపల్లి గ్రామం నుంచి గంభీరావుపేట తహసీల్దార్ కార్యాలయం వరకు దాదాపు 10 కిలో మీటర్ల వరకు మహా పాదయాత్ర కొనసాగింది. వెంటనే కొత్తపల్లిలో డబుల్ రోడ్డు మంజూరు చేయాలని, పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొత్తపల్లి ఎల్లమ్మ నుంచి శివాజీనగర్ గ్రామ శివారు వరకు రోడ్డు గుంతలమయంగా మారిందని, బస్సులు పూర్తి స్థాయిలో నడవడం లేదని వాపోయారు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లాలంటే వాహనాలు రావడం లేదని, ఉన్నత చదవుల కోసం వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పాదయాత్ర అనంతరం తహ సీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఇండియా ప్రజాబంధు పార్టీ జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటే గణేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు పర్శాగౌడ్, శ్రావణ్, రాజుగౌడ్, మహేష్, పోశెట్టి, అవినాష్, రఘు, సాగర్, రమేష్, ప్రవీణ్, వెంకటి, కిష్టయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రగా వస్తున్న నాయకులు, ప్రజలు

● ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు


వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): సంకష్టహర చతుర్థి సందర్భంగా ధర్మపురి శ్రీ రామలిం గేశ్వర స్వామి ఆలయం ఆవరణలో గల గణపతి ఆలయంలో గణపతి ఉపనిషత్‌లతో శుక్రవారం ఘనంగా అభిషేకం నిర్వహించారు. ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ రాజగోపాల్ తదితర వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హారతి, మంత్రపుష్ప కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూ పరిం టెండెంట్ ద్యావళ్ల కిరణ్, అర్చకులు బొజ్జ సంతోష్‌కుమార్, ద్యా వళ్ల విశ్వనాథం, సాయికుమార్, స్థానిక వేదపండితులు మదు రామశర్మ, భక్తులు పాల్గొన్నారు.

● 'నాగోబా'కు కమ్మునూర్ గోదావరి జలాలు

బీర్‌పూర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మునూర్ కలమడుగు బ్రిడ్జి సమీపంలోగల గోదావరి నది ప్రాంతంలో మెస్రం వంశీయులు శుక్రవారం గోదావరి జలాన్ని ప్రత్యేకమైన ఝరిలో సేకరించి నాగోబా జాతరకు బయలు దేరారు. మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కేస్లాపూర్ గ్రామ సమీపంలో ఉన్న నాగోబా దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ నెల 28న మహాపూజతో నాగోబా జాతర బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. మెస్రం వంశీయులు పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ పటేల్ ఆధ్వర్యంలో మెస్రం వంశీయులు శుక్రవారం ఉదయం కలమడుగు గోదావరి రేవులోని అత్తమడుగు ప్రాంతానికి చేరుకొని గంగాజలాలు సేకరించారు. కాలినడకన పాదయాత్రగా కేస్లాపూర్‌కు పయణమయ్యారు.


కాలినడకన బయలుదేరిన మెస్రం వంశీయులు

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

● టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేశ్‌బాబు



విద్యుత్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ మేక రమేశ్‌బాబు

గణేశ్‌నగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వినియోగదారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కరీంనగర్ టీజీ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ మేక రమేశ్‌బాబు సూచించారు. జిల్లా కేంద్రంలోగల టీజీఎన్‌పీ డీసీఎల్ సమావేశ మందిరంలో కరీంనగర్ సర్కిల్ డీఈలు, ఏడీలు, ఏఈలు, ఎస్ఏవో, ఏవోలతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమే శ్‌బాబు మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారులకు నిరంతర నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. వేసవి కాలంలో తీసుకో వాల్సిన జాగ్రతలపై పలు సూచనలు చేశా రు. అగ్రికల్చర్ సర్వీసెస్ తొందరగా రిలీజ్ చేయాలన్నారు. ఇంటర్ లింకింగ్ లైన్ ్స ఆర్ఎం అతిత్వరలో పూర్తి చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సిబ్బంది తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. సంబంధిత సిబ్బందికి తగిన శిక్షణ తరగతులను కూడా నిర్వహించి తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. వర్క్ ఆర్డర్లు తొందరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రమౌళి, రాజాం, తిరుపతి, లక్ష్మారెడ్డి, కాళిదాసు, రమణారెడ్డి, ఏడీలు, శ్రీనివాస్ లావణ్య, నరేందర్, కిరణ్, ఏఈలు, ఏవోలు తదితరులు పాల్గొన్నారు.

● వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

వచ్చే వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ముం దస్తు చర్యలు చేపట్టారు. నాణ్యమైన నిరం తర విద్యుత్ సరఫరా చేసేందుకు కరీంనగర్ టౌన్ వన్ సెక్షన్‌లో మూడు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు, టౌన్ 3 సెక్షన్‌లో ఒక 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఛార్జ్ చేశారు. కార్య క్రమంలో పర్యవేక్షక ఇంజనీర్ మేక రమేష్ బాబు, డివిజనల్ ఇంజనీర్ జంపాల రాజం, ఏడీఈ టౌన్‌వన్ పంజాల శ్రీనివాస్‌గౌడ్, టౌన్ వన్, టౌన్ టు, ఏఈలు పాల్గొన్నారు.

నారసింహా.. నదీస్నానం గగనమేనా..


ధర్మపురి గోదావరి వద్ద పేరుక పోయిన చెత్తా చెదారం

ధర్మపురి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి గోదావరి నది వద్ద పరిశుభ్రత లోపించింది. దీంతో నిత్యం దూర ప్రాంతాల నుంచి తరలి వస్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. దక్షిణ దిశగా ప్రవహిస్తున్న ధర్మపురి గోదావరి నదికి ఎంతో ప్రత్యే కత ఉంది. ఈ నదిలో స్నానాలు ఆచరించడం కోసం నిత్యం దూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారు. ఏడాదిలో శ్రావణ, కార్తీక, మార్గశిర, పుష్య, మాఘ మాసాలతో పాటు శుభ దినా లు, ప్రతి బుధ, శుక్ర, ఆదివారాల్లో భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. గోదావరి నదిలో స్నానాలు ఆచరించిన భక్తులు నదీ తీరాన గల ఆలయాలతో పాటు లక్ష్మీ నరసింహ స్వామి ఆల యాలను సందర్శిస్తారు. కొందరు భక్తులు గంగమ్మ మొక్కులు, తెప్పె మొక్కులు, కేశ ఖండనాలు జరిపి నది వద్దనే కోళ్లు, మేకలు కోసి వంటలు చేసుకుని భోజనం చేసి తిరిగి వెళుతుంటారు. ఇటీవల కాలంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ వల్ల ధర్మపురి వద్ద గోదావరి నది నిండు కుండలా మారింది.

● దుర్గంధంగా మారిన గోదావరి నది
● నదిలో కలుస్తున్న మురికి కాలువ నీరు
● పరిశుభ్రత లోపం-భక్తుల ఇక్కట్లు

● అపరిశుభ్రంగా మారిన నది

ధర్మపురి గోదావరి నది వద్ద కుక్కలు, కోతులు, పందులు సంచరించడం వల్ల అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. నిత్యం భక్తులు స్నానాలు చేసిన అనంతరం స్నానఘట్టాల పైన ప్రత్యేక పూజలు చేస్తుంటారు. భక్తులు కొబ్బరి ముక్కలు, ప్లాస్టిక్ కవర్లు, అగర్‌బత్తీల ప్యాకెట్లు, ఖాళీ సీసాలు, దుస్తులు అక్కడే వదిలి వే యడంతో కుక్కలు, పందులు పీక్కుతినడం వల్ల అపరిశుభ్రంగా మారుతోంది. అలాగే భక్తులు వంటలు చేసుకుని వాటికి వాడే కాలిపోయిన కట్టెలు, ఇంగిలి విస్తర్లు, డిస్పోజబుల్ గ్లాసులు, పిండ ప్రదానం కోసం వాడిన పదార్థాలు, పాత దుస్తులు, దీక్షా వస్త్రాలు, దేవుళ్ల ఫొటోలను కూడా అక్కడే వదిలి వెళ్తున్నారు. భక్తులు మున్సిపాలిటీ పక్షాన ఏర్పాటు చేసిన చెత్త కుండీలను సక్రమంగా వాడటం లేదు. నదీ ప్రాంతంలో చెత్తా చెదారాన్ని తొ లగించేందుకు పారిశుధ్య సిబ్బంది కూడా పూర్తి స్థాయిలో సరి పోవటం లేదు. నదీ తీరాన సమీపంలో గల మూత్రశాలలు భక్తులు వినియోగించుకోవడం లేదు. ఖాళీ ప్రదేశాల్లోనే మల, మూత్ర విసర్జణ చేయడంతో దుర్గంధంగా మారుతోంది. అధికా రుల స్పందించి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

● గోదావరిలో కలుస్తున్న మురికి నీరు

గోదావరి నదిలో మురికి కాలువల ద్వారా నీరు కలుస్తోంది. ధర్మపురిలోని వివిధ వీధు లకు చెందిన మురికి కాలువల ద్వారా వచ్చే నీరు నదిలో కలవడం వల్ల పూర్తిగా కలుషి తమం అవుతోంది. కర్నె అక్కపల్లి కల్యాణ మంటపం, సాయిబాబా గుడి పక్కల నుంచి వచ్చే మురికి నీరుతో పాటు బోయవాడ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురికి నీరు గోదావరిలో కలుస్తోంది. దీంతో స్నానఘట్టా లను ఆనుకుని ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ప్రవాహం లేక పూర్తిగా దుర్గంధంగా మారింది. భక్తులు స్నానాలు చేసేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. స్నానఘట్టాల వద్ద స్నానాలు చేయడం వల్ల ఆ పరిసర ప్రాంతాలు బురదగా మారి మెట్ల పైన పాకు రు పట్టి ఉండడంతో ప్రమాదకరంగా మారింది. నిత్యం పారిశధ్య సిబ్బందిని అధికంగా నియమించి, సక్రమంగా నిర్వహణ చేస్తే కొంత వరకు సమస్య తొలగి పోయే అవకాశం ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.


స్నానఘట్టం సమీపంలో చెత్తా చెదారం

గోదావరి నది వద్ద అపరిశుభ్ర వాతావరణం



- ముస్తారపు శేఖర్, భక్తుడు, మల్యాల

గోదావరి నది మెట్ల పైన కుక్కలు, కోతులు, పందులు సంచరించడం వల్ల పూర్తిగా దుర్గంధంగా మారింది. గతంలో నది స్నానం కోసం వస్తే మెట్లు ఎంతో శుభ్రంగా అగుపించాయి. భక్తులు తిని, తాగి పడేసిన వా టితో చెత్తా చెదారం పేరుకుపోయింది. గోదావరి అపరి శుభ్రంగా ఉండడంతో నిరుత్సాహానికి గురవుతున్నారు.

నది స్నానం చేయలేకపోతున్నాం

- మామిడిపెల్లి మౌనిక, భక్తురాలు, జగిత్యాల



గోదావరి నదిలో స్నానం చేయాలంటే బాధ అనిపిస్తుంది. స్నానఘట్టాల పైన ఎక్క డ చూసినా చెత్త పేరుకుపోయి ఉంది. ఎం తో దూరం నుంచి నమ్మకంతో వచ్చి భక్తులు స్నానాలు చేస్తుంటారు. కాబట్టి పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలి. మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం కారణంగా తెలుస్తోంది.

చెత్తా చెదారాన్ని తొలగిస్తాం..

- కందుకూరి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ధర్మపురి

ధర్మపురి గోదావరి నది వద్ద చెత్తా చెదారాన్ని తొలగించ డం కోసం మున్సిపాలిటీ పక్షాన పారిశుధ్య సిబ్బందిని నియమించాం. భక్తులు అధికంగా వచ్చిన సమయంలో సి బ్బందిని కూడా ఎక్కువగా నియమించి పనులు చేయిస్తు న్నాం. మున్సిపాలిటీ పక్షాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చెత్తా చెదారాన్ని తొలగించి ట్రాక్టర్ ద్వారా దూర ప్రాంతాలకు తరలిస్తున్నాం.

నూతన విద్యావిధానం రద్దు కోసం ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

భగత్‌నగర్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): నూతన విద్యా విధానం రద్దు కోసం విద్యా ర్థులు ఉద్యమించాలని ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసి రెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏఐఎస్ ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో జాతీ య నూతన విద్యా విధానం రద్దును విద్యార్థులు వ్యతిరే కించాలనాన్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయిం చాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయి లను వెంటనే విడుదల చేయాలన్నారు. కరీంనగర్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గజ్జెల స్వామి

పెద్దపల్లిటౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : కరీంనగర్ జిల్లా కేంద్రం తెలంగాణ చౌక్‌లో ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్య మకారులు దివంగత గద్దర్ విగ్రహం ఏర్పా టు చేయాలని గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్య క్షుడు, గద్దర్ విగ్రహ కమిటీ చైర్మన్ గజ్జెల స్వామి డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం కళాకారులు, రచయి తలు, అభిమానులతో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రజాయుద్ధ నౌకగా పేరొంది, అనునిత్యం తన ఆట పాటల ద్వారా ప్రజల పక్షాన పోరాడిన గద్దర్‌ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల న్నారు. గద్దర్ విగ్రహ ఏర్పాటులో భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. ఈసంద ర్భంగా వివిధ అంశాలపై సదస్సులో చర్చించారు. ముఖ్య సలహాదారు కొరివి వేణుగోపాల్, న్యాయవాది పూరెళ్ల రాములు, విగ్రహ కమిటీ కన్వీనర్ మేడి అంజన్న, కోకన్వీనర్లు మసాల స్వామన్న, తగరం శంకర్‌లాల్, జాదవ్, పెరుక రాజన్న, పెద్దపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బొల్లం మల్లేశం, కోఇన్‌చార్జి ఏట రవి, ఆసం తిరుపతి, గుల్ల రాజు, తదితులు పాల్గొన్నారు.

భక్తజనసంద్రంగా రాజన్న ఆలయం


భక్తులతో రద్దీగా మారిన రాజన్న ఆలయ ప్రాంగణం

వేములవాడ కల్చరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వ రస్వామి ఆలయం శుక్రవారం భక్తజన సంద్రంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయా నికి తరలివచ్చారు. క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి చేరుకున్న భక్తులు రాజ రాజేశ్వరస్వామిని దర్శించు కున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. కోడెమొక్కు చెల్లింప ునకు సుమారుగా రెండుగంటల సమ యం పట్టిందని భక్తులు తెలిపారు. అనంతరం అనుబంధ ఆలయాల్లో భక్తు లు పూజలు చేశారు. బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శిం చుకున్నారు. ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ తిరుపతిరావు, పీఆర్వో శ్రీకాంత్ ఆలయ ఇన్‌స్పెక్టర్ రాజేందర్, నరేందర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● మండల శివదీక్షలు ప్రారంభం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం మండల శివదీక్షలు ప్రారంభమయ్యాయి. రాజన్న ఆలయంలోని అభిషేక మండలంలో ఉదయం తెల్లవారు జామున అర్చకులు నందగిరి భాను శర్మ, శంకరయ్య శర్మ, వాసాల మరి గోపి, తమ్మల భీమన్న శివదీక్షాపరులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాలాధారణ చేశారు. గురుస్వాములు, మచ్చకిషన్, రాపెల్లి శ్రీధర్, గుంటి కనుకయ్య, ఉప్పల రవి, మ్యాన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● అన్నదానం.. మహాదానం

అన్నదానం మహాదానమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని పార్వతి రాజరాజేశ్వర శివదీక్ష సేవా సమితి ట్రస్ట్ అదనపు భవనాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న భక్తుల ని మిత్తం అదనపు భవనం నిర్మించడం చాలా సంతో షకరమన్నారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామ తీర్థపు మాధవి, కనికరపు రాకేష్ ఉన్నారు.

కిలిమంజారో పర్వతాధిరోహణ

● రెండోసారి ఘనత సాధించిన ఎక్సైజ్ కానిస్టేబుల్



కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ లెంకల మహిపాల్ రెడ్డి (బ్లూ జెర్కిన్)

కరీంనగర్ అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌కు చెంది న ఎక్సైజ్ కానిస్టేబుల్ లెంకల మహిపాల్ రెడ్డి జనవరి 16న ఆ ఫ్రికా ఖండంలోనే అత్యంత ఎత్తైన పర్వతాన్ని అధిరోహించాడు. మహి పాల్‌రెడ్డి ఇదివరకే 2019లో ఈ శిఖరాన్ని అధిరోహించాడు. మౌంట్ కిలిమంజారో పర్వతాన్ని అధిరో హించిన మహిపాల్‌రెడ్డి అక్కడ సే నోటు డ్రగ్స్ అనే బ్యానర్‌ని ఆవిష్క రించాడు. యువత మత్తు పదా ర్థాలకు బానిస కాకూడదని తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సే నో టు డ్రగ్స్ అనే కార్యక్రమంలో భాగంగా యువత మాదక ద్రవ్యాలకు మత్తు పదార్థాలకు బానిస కావద్దు అని నచ్చిన రంగంలో కృషి చేసి రాష్ట్ర, దేశ పేరు ప్రతిష్టలను పెంచాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. రెండవసారి మౌంట్ కిలిమంజారోని అధిరోహిం చిన తొలి తెలంగాణ వ్యక్తిగా గుర్తింపు పొందారు. శిఖర అధిరోహణకు సహకరించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిపార్టుమెంట్‌కు మహిపాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

వేములవాడ కల్చరల్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శనివారం నుంచి త్యాగరాజస్వామి ఆరాదనోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.ఉదయం 6 గంటలకు స్వస్తి పుణ్యాహావాచనము, 7.25 గంటలకు నగర సంకీర్తన అనంతరం 9 గంటలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జ్యోతిప్రజ్వలనతో ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఉత్సవాలకు రాజన్న ఆలయం ఆవరణ లోని ఓపెన్‌స్లాబ్‌లో సభ వేదిక సిద్ధం చేసినట్లు ఈవో వినోద్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10 గంటలకు డాక్టర్ ఎస్.నర్సయ్య త్యాగరాజస్వామి జీవిత విశేషాలను, 10.30 గంటలకు శ్రీవిద్య బృందం పంచరత్న గానం, సాయంత్రం 4.30 గంటలకు కృష్ణవేణి సంగీత కచేరి, 5.30 గంటలకు అబిరాం ఆధ్వర్యం లో వైలన్ సోలో కచేరి, 6.30 గంటలకు ప్రియ సిస్టర్స్ శాస్త్రీయ సంగీత కచేరి, రాత్రి 8 గంటలకు భోగ ధర్మరాజు బృందం కూచిపూడి నృత్యం, 9 గంటలకు జయంతి భాగవతారణి హరికథ వంటి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.


రాజన్న ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా వేదిక

ఆకట్టుకున్న తెప్పల పోటీలు


తెప్పల పోటీలకు సిద్ధంగా ఉన్న క్రీడాకారులు

● ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

వేములవాడ టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం రుద్రవరంలో మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన తెప్పల పోటీలు ఆకట్టుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది గ్రామాల నుంచి క్రీడాకారులు పోటీపడ్డారు. మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌లో కిలోమీటరు దూరంలో లక్ష్యాన్ని నిర్దేశించారు. మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌లో పోటీలు నిర్వహించడంతో వీక్షించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన తునికి రఘు మొదటి స్థానంలో, నాంపల్లికి చెందిన కూన కుమార్ ద్వితీయ, రుద్రవరం గ్రామానికి చెందిన పండుగ వంశీ తృతీయ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకుడు తునికి నరేష్ తెలిపారు. విజేతలకు మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో నగదు బహుమతి అందజేసినట్లు చెప్పారు.


తెప్పల పోటీలను వీక్షించేందుకు తరలివచ్చిన జనం


తెప్పల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

న్యూస్ బాక్స్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తంగళ్లపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): తంగళ్లపల్లి మండలం గోపాల్‌రావుపల్లె గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి సునీల్ రెడ్డి, మండల నాయకులు మీరాల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కొండవేని ప్రశాంత్, రవి, చంద్రయ్య, జంగం సత్తయ్య, మల్లయ్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం

ముస్తాబాద్, జనవరి 17 : ముస్తాబాద్‌కు చెందిన రాంమనోహర్ రావు కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో సన్మానించారు. ముస్తాబాద్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేసిన రాం మనోహర్‌రావు ఇటీవల పరిదిపేటకు బదిలీ అయ్యారు. అనంతరం పదోన్నతిపై పాల్వంచ మండల విద్యాధికారిగా రాంమనోహర్ రావు బాధ్యతలు చేపట్టారు. ఎన్ఆర్ఐ యెల్ల రాంరెడ్డి, అధ్యాపకుడు ఈరవేని శ్రీనివాస్, నాయకులు వేణు, మల్లేశ్, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలి

చందుర్తి, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు ఆపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడారు. పలు గ్రామాల్లో ఆర్ఎంపీ, పీఎంపీల క్లినిక్‌లపై దాడులు చేసి, సీజ్ చేయడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక దాడులు చేయడం సరికాదన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు

మేడిపల్లి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : పోరుమల్ల గ్రామానికి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ సీఎండీ కే వరుణ్‌రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మాణానికి రూ 2 కోట్ల 55 లక్షలు నిధులు కూడా మంజూరు చేశారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల పోరుమల్ల గ్రామస్థులు ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




గౌతమ బుద్ధుడు, జ్యోతిబాపూలే విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయిపూలే, గౌతమ బుద్ధుడి విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. మహనీయుల విగ్రహాలను చూసి భవిష్యత్ తరాల వారు చరిత్రను తెలుసుకుంటారన్నారు. జ్యోతిరాబాపూలే సమాజంలో కుల వివక్షపై రాజీలేని పోరాడారన్నారు. అణగారిన వర్గాలు చదువుకోడానికి కృషి చేశారన్నారు. సావిత్రి బాయిపేలేకు చదువు చెప్పి మహిళలకు చదువు అవసరమని పేర్కొన్నారన్నారు. అంబేద్కర్, జ్యోతి బాపూలే, సావిత్రిబాయి పూలే మహనీయులు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. గౌతమ్ బుద్ధుడు సమాజ శ్రేయస్సు కోసం పాటు పడ్డారన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి చేపట్టాలని నిర్ణయించుకున్నారన్నారు. అందుకు అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కులగణన బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. ఇందులో భాగంగా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుంచి మంజూరు చేయనున్నామన్నారు. షరతులు లేకుండా రైతు భరోసా అందజేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రగతి భవన్‌లోకి గద్దర్ వంటి వారిని రానివ్వలేదని, ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కంచెలు తీసేసి దానికి జ్యోతిరాబాపూలే ప్రజా భవన్‌గా పేరు మార్చిందని గుర్తు చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు చెలకల తిరుపతి, రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, నాయకులు నాగం కుమార్, చింతపంటి రామస్వామి, ప్రభాకర్, బొజ్జ మల్లేశం, పిట్టల భూమేష్, పొద్దుపొడుపు లింగారెడ్డి, మోతే రాములు, మోతే బాబు, ఏనుగంటి శంకర్, పులి సత్తయ్య, పర్శ హన్మాండ్లు, ముస్కు పద్మ, మ్యాకల గణేష్, రుక్మిణి, ప్రకాష్, శ్రీనివాస్, రాము, రామచంద్రం, ముకుందరెడ్డి, చంద్రం, తిరుపతి, గంగాధర్, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ముగియనున్న గడువు

(5వ పేజీ తనువాయి)

పోటీ పడ్డారు. బీఆర్ఎస్ 18 వార్డుల్లో గెలుపొందగా నాలుగు ఏకగ్రీవం కలుపుకొని 22 స్థానాలు కైవసం చేసుకుంది. బీజేపీ మూడు స్థానాలు, కాంగ్రెస్ 2 స్థానాలు, ఇండిపెండెంట్లు 12 స్థానాల్లో గెలుపొందారు. వేములవాడలో 28 వార్డుల్లో ఒక వార్డు బీఆర్ఎస్ ఏకగ్రీవం కాగా 27 వార్డుల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏకగ్రీవంతో కలిపి 16 స్థానాల్లో, బీజేపీ 6 స్థానాల్లో, కాంగ్రెస్ ఒక స్థానం, ఇండింపెండెంట్లు 5 స్థానాల్లో గెలుపొందారు. సిరిసిల్ల చైర్‌పర్సన్ స్థానం బీసీ మహిళకు, వేములవాడ జనరల్ మహిళలకు రిజర్వ్ కావడంతో రెండు మున్సిపాలిటీలలోనూ చైర్‌పర్సన్ స్థానాలు బీఆర్ఎస్ కైవసం చేసుకుంది.

రిజర్వేషన్లపై టెన్షన్

సిరిసిల్ల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో మళ్లీ పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులకు రిజర్వేషన్ల టెన్షన్ మొదలైంది. చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల స్థానాలపై దృష్టి పెట్టిన వివిధ పార్టీల నాయకులను రిజర్వేషన్ల భయం వెంటాడుతోంది. మళ్లీ రిజర్వేషన్లు మారుతాయా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సిరిసిల్లలో విలీనమైన ఏడు గ్రామాలను మళ్లీ గ్రామ పంచాయతీలుగా మారుస్తామని కాంగ్రెస్ హామీ ఇవ్వడం, మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం అయ్యాయి. ఈ క్రమంలో విలీనగ్రామాలపై నిర్ణయానికి వస్తే రిజర్వేషన్ల మార్పులు జరగనున్నాయి.

ముగియనున్న 'స్థానిక' పాలన

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ పాలకవర్గం గడువు ఈ నెల 26తో ముగియనుంది. ఇప్పటికే 2024 ఫిబ్రవరి 2న గ్రామ పంచాయతీల పాలకవర్గాలు, 2024 జూలైలో జడ్పీటీసీలు, ఎంపీటీసీల పదవీకాలం ముగిసిపోయింది. స్థానిక సంస్థలకు సంబంధించిన ప్రజాప్రతినిధుల పదవుల కాలానికి బల్దియాతో తెరపడనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. గ్రామ పంచాయతీలు, అదే క్రమంలో జడ్పీటీసీ, ఎంపీటీసీలు, తరువాత మున్సిపల్ కౌన్సిలర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. స్థానిక ప్రతినిధుల పదవీకాలం ముగియడంతో సిరిసిల్ల, వేములవాడతోపాటు 260 గ్రామ పంచాయతీల్లో స్థానిక ఎన్నికల సందడి మొదలైంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల్లో ఎన్నికలను ఎదుర్కొనే దిశగా సన్నాహాలు చేస్తున్నారు.

పవర్‌లూం కార్మికుడి ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, జనవరి 17(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌కుచెందిన వీరబత్తిని శ్రీనివాస్(35)అనే పవర్‌లూం కార్మికుడు ఆర్థిక ఇబ్బందులతోపాటు పెళ్లి కావడం లేదని శుక్రవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల వివరాల ప్రకారం.. శ్రీనివాస్ పవర్‌లూం కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులతోపాటు పెళ్లి కావడం లేదని శ్రీనివాస్ మనస్తాపానికి గురయ్యేవాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ శ్రీనివాస్‌రావు తెలిపారు.

వారసంతకు టెండర్ నిర్వహించాలి

ఇల్లంతకుంట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వారసంత నిర్వాహణకు టెండర్ నిర్వహించాలని యువజన నాయకుడు దయ్యాల రామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు. గతంలో నిర్వహించిన టెండర్ గడువు పూర్తయ్యిందన్నారు. టెండర్ నిర్వహించక పోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందన్నారు. ఉన్నతస్థాయి అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో పకడ్బందీగా రైతు భరోసా సర్వే



వివరాలు తెలుసుకుంటున్న అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

ఎల్లారెడ్డిపేట,జనవరి17(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి అర్హులను గుర్తించేందుకు చేపట్టిన సర్వేను జిల్లాలో పకడ్బందీగా చేపడుతున్నామని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో కొనసాగుతున్న సర్వే తీరును శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తిస్తున్నామన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి పొరపాట్లకు తావివ్వకుండా వివరాలను నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్‌బేగం, తహసీల్దార్ రామచంద్రం, ఎంపీడీవో సత్తయ్య, ఏవో కవిత, ఆర్ఐలు సంతోష్, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లిలో..

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం పాపయ్యపల్లిలో ఇంటింటి సర్వేను నోడల్ ఆఫీసర్ శేషాద్రి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులపై అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: రైతు భరోసా పథకానికి వ్యవసాయం యోగ్యం కాని భూములను గర్తించాలని కలెక్టర్ ఖీమ్యానాయక్ ఆదేశించారు. మంలంలోని మద్దికుంటలో రైతు భరోసా సర్వేను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. పొరపాట్లు లేకుండా అర్హులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ సురేశ్, అధికారులు పాల్గొన్నారు.

మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

ముస్తాబాద్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహాప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఖానాపూరం లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. ముస్తాబాద్‌లో శుక్రవారం ఎంఆర్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఎంఆర్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల సీనియర్ నాయకులు, మేధావులు, యువకులు హైదరాబాద్‌కు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు ప్రభాకర్, సుంచు మల్లయ్య, గుండెల దేవరాములు, పెద్దిగారి శ్రీనివాస్, మాదూరి కిషన్, పల్లె కనుకయ్య, కొల్లూరి శంకర్, అశోక్, దేవయ్య, రవి మచ్చ సంతోష్ పాల్గొన్నారు.

ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్‌గా మల్లయ్య

ముస్తాబాద్ మండల ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్‌గా చుంచు మల్లయ్య మాదిగను నియమించారు. కో కన్వీనర్లుగా గుండెల దేవరాములు, చుంచు బాబు, కొమ్మెట వెంకటయ్య, పెద్దిగారి శ్రీనివాస్, పల్లె కనుకయ్య, మిట్టపెల్లి దుర్గయ్య, కొమ్మెట బాలపోచయ్య, కొల్లూరి శంకర్, మాదూరి కిషన్, మూడపెల్లి రాజును ఎన్నుకున్నారు.

ఎంపీడీవోపై నేడు విచారణ

గంభీరావుపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : గంభీరావుపేట మండల అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయతీ ఈవో పనితీరుపై శనివారం విచారణ చేపట్టనున్నారు. వీరిద్దరిపై విచారణ జరిపి నివేదిక అందజేయాలని ఉప కార్య నిర్వహణ అధికారిని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో, పంచాయతీ ఈవోతోపాటు సంబంధిత ఫిర్యాదు దారులు హాజరు కావాల్సిందిగా విచారణ అధికారి సూచించారు. మండల అభివృద్ధి అధికారితో పాటు గంభీరావుపేట పంచాయతీ ఈవో సక్రమంగా విధులు నిర్వహించడం లేదంటూ అంబేద్కర్ సేవారత్న జాతీయ అవార్డు గ్రహీత మంగళి చంద్రమౌళి డిసెంబరు 19న కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి గత ఏడాది 15 ఆగస్టుకు దుస్తులు కొనుగోలు చేస్తామని జీరో అకౌంట్లో రూ.1.93 లక్షలు డ్రా చేసి ఇప్పటి వరకు అందించలేదని ఎంపీడీవో విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. డిసెంబరు 23న ఎంపీడీవో, ఈవోపై విచారణ చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. విచారణ రోజున ఫిర్యాదు దారుడు చంద్రమౌళి సాయంత్రం5 గంటలకు వరకు వేచిచూసినా ఎవరూ రాలేదు. దీంతో చంద్రమౌళిఈ నెల 10న హైదారాబాద్‌కు వెళ్లి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్‌కు ఎంపీడీవో, ఈవోపై విచారణలో జాప్యంపై ఫిర్యాదు చేశారు. దీంతో విచారణను శనివారం చేపట్టాలని కలెక్టర్ కార్యాలయం నుంచి ఉప కార్యనిర్వహణ అధికారికి ఆదేశాలు అందాయి.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల అర్బన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీఆర్ అండ్ బి, బ్యాంకింగ్ రంగాల్లో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ కోసం అర్హులైన యువతీ, యువకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ అధికారి గుండేటి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన యువతీ, యువకులు ఈ నెల 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న అభ్యర్థులు, గతంలో బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన వారు, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నవారు ఈ శిక్షణకు అనర్హులని తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎల్లారెడ్డిపేట, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అందె ఎల్లవ్వ, జేరిపోతుల లచ్చవ్వ కుటుంబాలను ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. అందె ఎల్లవ్వ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకుడు నర్సింలు, కుల పెద్దలు ఉన్నారు.

త్వరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ



కమ్యూనిటీ హాల్ ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసే ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తోందని, పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ నెల 21 నుంచి గ్రామాల్లో, పట్టణాల్లో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నామని తెలిపారు. 10 సంవత్సరాలుగా పేదలు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుంచి మంజూరు చేయబోతున్నామని స్పష్టం చేశారు. ముంపు గ్రామాల ప్రజలకు రూ. 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశామని, ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రైతు భరోసా అందజేయనున్నామని అన్నారు. భూమి లేని నిరుపేదలకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వేములవాడ పట్టణంతోపాటు రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని సమాంతరంగా అభివృద్ధి చేస్తామన్నారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు, రూ.77 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ, రూ.35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, స్థానిక కౌన్సిలర్ సిరిగిరి రాంచందర్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా సంఘటితం చేస్తాం

సిరిసిల్ల టౌన్, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితం చేస్తామని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు స్కైలాబ్‌బాబు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం బీవైనగర్ అమృత్‌లాల్ శుక్లా భవన్‌లో ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న సీపీఎం 4వ మహాసభలను, 25న నిర్వహించే బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డిలో నాలుగు రోజులపాటు సీపీఎం 4వ మహాసభలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మూడేళ్లుగా సీపీఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను చర్చిస్తామని, సమగ్ర అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామని అన్నారు. దేశ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేస్తూ భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. రైతులు, మహిళలు కార్మికులు విద్యార్థులు, యువజనులు సామాజిక తరగతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కార మార్గాలను ప్రత్యామ్నాయ విధానాలను ప్రజల ముందు ఉంచుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధం కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు, ఎర్రవెల్లి నాగరాజు, సూరం పద్మ, అన్నల్‌దాస్ గణేష్, శ్రీరాముల రమేష్‌చంద్ర, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు కరెంట్ కట్

సిరిసిల్ల, జనవరి 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం పరిధిలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బకాయిలు పేరుకుపోవడంతో కరెంట్ కట్ చేశారు. సెస్ అధికారులు ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు ఇచ్చినా చెల్లింపులు జరగక పోవడంతో శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం, సిరిసిల్ల ఫారెస్ట్ కార్యాలయం, సిరిసిల్ల తహసీల్ కార్యాలయాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. సిరిసిల్ల మున్సిపల్ విద్యుత్ బకాయిలు రూ.4 కోట్ల 58 లక్షల 90 వేల 749 ఉండగా సిరిసిల్ల తహసీల్ కార్యాలయం రూ.1.70 లక్షలు, ఫారెస్ట్ కార్యాలయం రూ.5.47 లక్షలు, సిరిసిల్ల పొదుపు భవన్‌కు సంబంధించ రూ.7.45 లక్షల బకాయిలు ఉన్నాయి. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో కార్యాలయ్యాల్లో అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ఇంటర్నెట్ సేవలు లేకపోవడం, కంప్యూటర్లు పనిచేయకపోవడంతో కార్యాలయాలకు వచ్చిన ప్రజలకు సేవలు అందించలేక పోయారు. చివరకు విద్యుత్ బకాయిల చెల్లింపునకు అధికారులు ముందుకు రావడంతో సెస్ అధికారులు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

రూ.కోటి 12 లక్షల బకాయి చెల్లింపు

వేములవాడ: వేములవాడ పురపాలక సంఘం కార్యాలయం అధికారులు సెస్‌కు రూ.కోటి 12 లక్షల బకాయిలను చెల్లించారు. వేములవాడ బల్దియా సెస్‌కు రూ.4 కోట్ల 15 లక్షల విద్యుత్ బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిలు చెల్లించాలంటూ సెస్ అధికారులు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు శుక్రవారం మొదటి విడతగా రూ.కోటి 12 లక్షల విలువ చేసే చెక్కును వేములవాడ సెస్ ఏఈ సిద్ధార్థకు అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. 2023 డిసెంబర్ నాటికి ఉన్నటువంటి మొత్తం విద్యుత్ బకాయిలను ఇప్పటి వరకు చెల్లించామన్నారు. మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లిస్తామని తెలిపారు.

హామీలు అడిగితే అక్రమ కేసులు



గ్రామస్థులతో మాట్లాడుతున్న రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, జనవరి 17 (ఆంధ్ర జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతోందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని దాచారం, అనంతారంలో శుక్రవారం గ్రామస్థులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అధి కారం కోసం ఆచరణకు సాధ్యంకాని హామీలు ఇచ్చారన్నారు. ఏగ్రామానికి వెళ్లి నా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని పేర్కొంటున్నారని, కాంగ్రెస్ నాయకులకు కనిపించడం లేదని అన్నారు. మహిళలకు మహాలక్ష్మి పథకం, వృద్ధులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పతనం ప్రారంభమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు మీసరగండ్ల అనీల్‌కుమార్, సంజీవరెడ్డి, బర్ల తిరుపతి, కుడుముల నాగరాజు, శ్రీనివాస్, రామచంద్రం, రాజు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ క్లినిక్‌లపై దాడులు సరికాదు



విలేకరులతో మాట్లాడుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు

వేములవాడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : ఆర్ఎంపీల క్లినిక్‌లపై అధికారుల దాడులు సరికాదని వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. శుక్రవారం వేములవాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు భయపడి బీఆర్ఎస్‌కు చెందిన నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేస్తోందని, జిల్లా వైద్యాధికారి నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. విప్ ఆది శ్రీనివాస్ ఆర్ఎంపీలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్‌కు చెందిన నేతలపై దాడులు చేయిస్తున్నారని అన్నారు. ఆసుపత్రిని సీజ్ చేసిన అంశంపై డీఎంహెచ్‌వోను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాలతో సీజ్ చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని, జిల్లా వైద్యాధికారి కనీస అవగాహన లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనల ప్రకారమే అధికారులు విధులు నిర్వర్తించాలన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు మహేష్, చందు, శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చల్మెడ వ్యాఖ్యలు అర్థరహితం



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్ఎంపీ వైద్యులు

వేములవాడ, జనవరి 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో క్లినిక్‌లకు సంబంధించిన అంశంపై బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు వ్యాఖ్యలు అర్థరహితమని ఆర్ఎంపీ వైద్యులు అన్నారు. శుక్రవారం సాయంత్రం వేములవాడలో నిర్వహించిన సమావేశంలో మాటాడారు. గ్రామాల్లో క్లినిక్‌లపై అధికారులు చేసిన దాడులకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వపరంగా నిర్వహించిన తనిఖీలను ఆది శ్రీనివాస్‌కు అంటగట్టడం సరికాదన్నారు. ఆర్ఎంపీ వైద్యుల సమస్యను అడ్డుగా పెట్టుకొని రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు విప్ ఆది శ్రీనివాస్ మద్దతుగా ఉంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఆర్ఎంపీ వైద్యులకు శిక్షణ ఇచ్చిందని, పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం తమకు సహాయం చేయలేదని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ వైద్యుల సంఘం నాయకులు బెజ్జంకి రవీందర్, వెంకన్న, సోయినేని కరుణాకర్, వాసాల రాజేందర్, బాలయ్య, నరేందర్, శంకర్, నర్సయ్య, దాసు వెంకన్న, సుధాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.